# టమాట రైతు సోదర సోదరిమణులకు సూచనలు

## టమాట పంటలో అగ్గి తెగులు గుర్తించుట మరియు నివారణ

### పరిచయం:

ప్రపంచమంతటిలో టమోటా మరియు ఉల్లగడ్డ రైతులు భయపడే తెగులంటే అది అగ్గి తెగులు. ఎందుకంటే ఈ తెగులు పంట మీద తీవ్ర నష్ట ప్రభావం చూపుతుంది. ఈ తెగులు నియంత్రించడం చాల కష్టమని అనేక టమోటా మరియు ఉల్లగడ్డ రైతులు వర్ష మరియు చలి కాలంలో పంటను వేయరు.

### తెగులు లక్షణాలు:

1) ఆకు మీద ఆకారం లేని చెమ్మతో కూడిన మచ్చలు త్వరగా పెరుగుతూ లేత ఆకు పచ్చ నుండి గోధుమ పచ్చ రంగుకు మారుతుంది.

2) తెగులు సోకిన ఆకులు ఎండిపోయి మరియు నల్లగా మాడిపోతాయి.

3) అంతేకాకుండా వాతవరణంలో తేమఉన్న మరియు వర్షం ఉన్నప్పుడు ఈ తెగులు తీవ్రంగా అన్ని మొక్కలకు సంక్రమించి, మొక్కలని ఎండిపోయి మాడిపోతాయి (అగ్గితో తగలబడినట్లు లక్షణాలు)

4) కాండం మరియు పూల తొటిమ బాగాలు చుట్టు గోధుమ మరియు నల్లటి మచ్చలు ఏర్పడి అవి క్రమేనా ఎండిపోయి చనిపోతాయి

5) టమాట కాయలు రూపం కోల్పోయి వాటి మీద గోధుమ రంగు మచ్చలు లాంటివి ఏర్పడి. పక్వానికి వచ్చిన కాయలమీద సోకినప్పుడు ఈ మచ్చలు వలయాలుగా కనిపిస్తాయి. వీటి మీద తెల్లటి బూజు లాంటి పదార్థం ఏర్పడుతుంది

### అనుకూల పరిస్థితులు:

1) చల్లని, తడి వాతావరణ పరిస్థితులలో, ఈ తెగులు గాలి ద్వారా సులభంగా సోకుతుంది, ఫలితంగా వ్యాధి వ్యాప్తి చెందుతుంది.
2) ముఖ్యంగా మేఘావృతమైన పరిస్థితులలో ఇతర సుదూర ప్రాంతాలకు కూడా ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది.




**ఆకులపై గోధుమ రంగు మచ్చలు**



**గోధుమ రంగు నుండి నల్లటి రంగుకి మరీనా మచ్చలు**



**ఆకుల వేనుక ఏర్పడిన శిలింద్రపు మచ్చలు**



**మొక్క కాండంపై ఏర్పడిన గోధుమ రంగు మచ్చలు**

# టమాటా రైతు సోదర సోదరిమణులకు సూచనలు



లేత ఆకులపై ప్రారంభమైన తెగులు



మొక్కపై ముదురు ఆకులు  మాడిపోవటం మరియు రాలిపోవడం

## నివారణ:

1) తెగులు ఆనవాళ్లు లేని ఆరోగ్యకరమైన నారును మంచి నర్సరీ నుండి ఎంచుకోవాలి
2) పంటలో సాలుకి సాలుకి 100 సెం. మీ, మొక్కకి మొక్కకి 60 సెం. మీ ఉండేలా సాగు చేసుకోవాలి.  ఇలా చేయడం వలన గాలి, వెలుతురూ మొక్కలకి చక్కగా అంది తెగులు సోకకుండా ఉంటుంది.
3) వ్యాధిని గుర్తించిన వెంటనే, తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి లేదా వాటిని పాతిపెట్టాలి.
4) మొక్కలకు స్టేకింగ్ మరియు క్రింది ఆకులు కత్తిరింపులు జరిగించాలి.
5) సమతుల్య మోతాదులో నత్రజనిని మొక్కలకు అందించాలి.
6) భారీ వర్షం ఉన్నప్పుడు లేదా వ్యాధి ఎక్కువగా ఉన్నపుడు ప్రతి 7 రోజుల సమయంలో తెగులు నివారణ మందులు వాడాలి.

## తెగులు నివారణ మందుల పట్టిక:

| నివారణ మందు పేరు | మోతాదు |
|---|---|
| మాన్కోజెబ్ (డైతేన్ M -45) | 2 గ్రా/లీ |
| క్లోరోతలోనిల్ | 2 గ్రా/లీ |
| ప్రోపినేబ్ | 2 గ్రా/లీ |
| డిమేతోమోర్ఫ్ | 1 గ్రా/లీ |
| మెటలాక్జిల్ + మాన్కోజెబ్ | 2 గ్రా/లీ |
| అజొక్సిస్ట్రోబిన్ | 0.5 గ్రా/లీ |

7) ఒకేరకమైన మందులను వాడకుండా మందులను మార్చి మార్చి వాడాలి.
8) కాపర్ (రాగి) ఆధారిత శిలీంద్ర సంహారిణిని మొక్కపై పిచికారీ చేయాలి.
9) కాపర్ హైడ్రాక్సైడ్ ను 2 గ్రా/లీటరు - వ్యాధి మధ్య దశలో మరియు మెటలాక్సిల్ ను 2.5 గ్రా/ లీటరు లేదా సయమోసిమిల్ 2గ్రా/లీటరు - తెగులు ఆఖరు దశలో కలిపి పంటపై పిచికారీ చేసుకోవాలి.
10) పిచికారీ చేసిన తరువాత కనీసం 12 గంటల పొడి వాతావరణం ఉండేలా చూసుకోవాలి
11) ఉదయ కాలం సమయంలో నీటిపారుదల అందించాలి.